ప్రభాత
# సూర్య
PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

4-12-2025

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 92

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news


# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం





రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్

భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్

దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య** దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు.భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

2లో



## కోకాపేటలో కాసులు కురిపిస్తున్న వేలం

హెచ్ఎండిఏ ఖాతాలో మరో వేయికోట్లు

- కాపేటలో మరోసారి కోట్లు పలికిన భూములు.. రూ.131 కోట్లు ఎకరా భూమి
- నియోపొలిస్ భూములకు ముగిసిన మూడో విడత వేలం
- ఫ్లాట్ నెంబర్ 19లో ఎకరా రూ.131 కోట్లు, ఫ్లాట్ నెంబర్ 20లో ఎకరా రూ.118 కోట్లు
- మూడు విడతల్లో సమకూరిన రూ.3,708 కోట్ల ఆదాయం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** కోకాపేట నియోపొలిస్ భూములకు మూడో విడత వేలం ప్రక్రియ ముగిసింది.

2లో



## మహానగరంగా ఇక హైదరాబాద్

- జిహెచ్ఎంసిలో 27 మున్సిపాటలిటీల విలీనం
- మున్సిపల్ రికార్డులను స్వాధీనం
- సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27



## హైదరాబాద్ మధ్యలో మరో భారీ ఎక్స్‌ప్రెస్ వే..

కొత్త ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం

బంజారాహిల్స్ నుంచి గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ వరకు 10 కిలోమీటర్ల మార్గం

ఐటీ ఉద్యోగుల ట్రాఫిక్ కష్టాలు తీర్చడమే ప్రధాన లక్ష్యం

పీవీ ఎక్స్‌ప్రెస్ వే తరహాలో ఆరు లేన్ల రహదారి నిర్మాణం

సీఎం ఆదేశాలతో సర్వే ప్రారంభించిన కన్సల్టెన్సీ బృందం



## భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం

ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు.

2లో

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసాం

హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు



రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

- తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం
- ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- సమర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోండి
- హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**సిద్దిపేట, ప్రభాత సూర్య** బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఇచ్చిన హామీ

2లో

# అడ్డూ అదుపులేని వెండి ధరలు

వేలల్లో పెరుగుతూ బంగారానికి సవాల్

రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిక



2లో

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య:** వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి: కిషన్ రెడ్డి

హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని వ్యాఖ్య

హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తుంచుకోండని హితవు

కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

ఐదుగురు మావోలు..

ఒక పోలీస్ మృతి

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

**బీజాపూర్,ప్రభాత సూర్య** అడవుల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. కేంద్రహోంశాఖ విధించిన గడువు సమీపిస్తున్న కొద్దీ అరణ్యాలు కాల్పుల మోతతో దద్దరిల్లుతున్నాయి. బుధవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్ జరిగినట్లు పోలీసులు తెలిపారు. పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని అడవిలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు, పోలీసుల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) మరణించినట్లు తెలిపారు. మరో జవాన్‌కి గాయాలయ్యాయని అన్నారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుండి మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రాష్ట్రపోలీసుల్లోని రెండు విభాగాలైన డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ మరియు సిఆర్‌పిఎఫ్ ఎలైట్ గ్రూప్ కోబ్రా ( కమాండో బెటాలియన్ ఫర్ రిసోల్యూట్ యాక్షన్ ) ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆ అధికారి తెలిపారు. తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు 268మంది మావోయిస్టులు మరణించారు.

# మహానగరంగా ఇక హైదరాబాద్

మున్సిపాలిటీల విలీనం పక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపాలిటీల పక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్-1955లో వచ్చిన తాజా ఆర్డినెన్స్‌ల ఆధారంగా విస్తరణకు అనుమతి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి నుంచి మొత్తం తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ జీహెచ్‌ఎంసీ పరిధిలో భాగం కానుంది. ఈ మేరకు కోర్ అర్బన్ రీజియన్ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. జీహెచ్‌ఎంసీని ఇప్పుడు రాష్ట్రంలోనే అతిపెద్ద అర్బన్ అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వ సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితా విడుదల చేస్తూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# కోకాపేటలో కాసులు కురిపిస్తున్న వేలం

బుధవారం ప్లాట్ నెంబర్ 19, 20లోని 8.04 ఎకరాలకు అధికారులు ఈ-వేలం నిర్వహించారు. ప్లాట్ నెంబర్ 19లో ఎకరానికి రూ.131 కోట్లు, ప్లాట్ నెంబర్ 20లో ఎకరం రూ.118 కోట్ల ధర పలికింది. 8.04 ఎకరాలకు హెచ్‌ఎండీఏకు రూ. వెయ్యి కోట్ల మేర ఆదాయం సమకూరింది. మొత్తం 3 విడతల్లో ఆరు ప్లాట్లలోని 27 ఎకరాలకు రూ.3,708 కోట్ల ఆదాయం లభించింది. ఈసారి మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో హెచ్‌ఎండీఏ వేలం వస్తోంది. కోకాపేట గోల్డెన్ మైల్‌లోని 2 ఎకరాలు, మూసాపేటలోని 15 ఎకరాలకు డిసెంబర్ 5న ఈ-వేలం వేయనుంది.

# అడ్డూ అదుపులేని వెండి ధరలు

(మొదటి పేజీ తరువాయి)

తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

# హైదరాబాద్ మధ్యలో మరో భారీ ఎక్స్‌ప్రెస్ వే..

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి, నగరం నడిబొడ్డు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్‌ఆర్)కు వేగంగా చేరుకునేలా కొత్త ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుంచి గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ వరకు సుమారు 10 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల రహదారిని నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)ను ఆదేశించింది.నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీతో ప్రధాన రహదారులపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ముఖ్యంగా ఐటీ కారిడార్, కేబీఆర్ పార్కు పరిసరాలు, పాత ముంబై రోడ్డు మార్గాల్లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో, బంజారాహిల్స్ నుంచి ఫిలింనగర్, జడ్జిస్ కాలనీ, దుర్గంచెరువు, టీ-హబ్ మీదుగా గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ ఫ్లైఓవర్ వరకు ఈ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించనున్నారు. మెహదీపట్నం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించిన పీవీ ఎక్స్‌ప్రెస్ వే తరహాలోనే దీన్ని నిర్మించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా సుమారు 6-7 కిలోమీటర్ల మేర స్టీల్ బ్రిడ్జి, అవసరమైన చోట్ల అండర్‌పాస్‌లు ఏర్పాటు చేయనున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హెచ్‌ఎండీఏ అధికారులు ఈ ప్రాజెక్టుపై దృష్టి సారించారు. సాధ్యాసాధ్యాల పరిశీలన కోసం ఇప్పటికే ఓ కన్సల్టెన్సీకి సర్వే బాధ్యతలు అప్పగించారు.

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం



రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు.

# భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్‌ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి వెబ్ సైట్ తో బీఆర్‌ఎస్ రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు.ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్‌ఏలను నియమించామని తెలిపారు. 490మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్ప కూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.


## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి: కిషన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు గాయపరిచేలా ఉన్నాయని అన్నారు. గతంలో కేసీఆర్ హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో రైతులకు ఒక న్యాయం, పారిశ్రామికవేత్తలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కాదని పారిశ్రామికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. హిల్ట్ పాలసీని హడావుడిగా తీసుకు వచ్చారని మండిపడ్డారు.హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు హిల్ట్ పేరుతో నగరంలో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే జరగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి అంచనా వేశారా అని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మరో బెంగళూరుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను కూడా అదే స్థితికి తీసుకురావాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తాను ఏకైక మేధావినని గతంలో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పుడు మరొక మేధావి రేవంత్ రెడ్డి వచ్చారని విమర్శించారు.

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్‌ఆర్‌ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాద్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలసత్వం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్‌ఆర్‌ఎస్పీ ఎలా ఉందో?.. బిఆర్‌ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలి. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనే. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని చేసి చూపించింది మన ప్రభుత్వమే. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టాం. రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయి. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ం÷ుఅ ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖిం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు.





## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని**

**జిల్లాలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 02 :** గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా ,స్వేచ్ఛాయుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు.బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని కరీంనగర్, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాణి కుముదినిమాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికలనుస్వేచ్ఛాయుతవాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ,దాఖలైన నామినేషన్ల గురించి, ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు,తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు.రెండవ విడత నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గుర్తించిన సమస్యాత్మకగ్రామ పంచాయతీ ఏరియా లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మొదటి దశ నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలనుస్వేచ్ఛా యుతవాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికలతో ముడిపడిన అంశాలపై వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రాకేష్ , జెడ్పి సీఈవో జానకి రెడ్డి,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎల్లపూర్ లో 22 ఏండ్ల యువకుడు సర్పంచి పదవికి పోటీ

**జీరో క్యాష్ పాలిటిక్స్ చేస్తానని ధీమా**

**అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా**

**ఎల్లపూర్ సర్పంచి అభ్యర్థి ఎర్రోళ్ల నవీన్**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 3:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువత పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. నర్సపూర్ మండలంలోని ఎల్లపూర్ గ్రామంలో 22 ఏండ్ల యువకుడు ఎర్రోళ్ల నవీన్ ముందుకు వచ్చి బుధవారం నాడు నామినేషన్ వేశాడు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాతూ.. గ్రామ అభివృద్ధి యువత తోనే సాధ్యమని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితి లో రాజకీయాలలో సంపాదించ వచ్చని వస్తున్నారని అన్నారు. కానీ తాను మాత్రం జీరో క్యాష్ పొలిటిక్స్ కె ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గ్రామస్తులు తనను ఆశీర్వదించాలని నవీన్ విజ్ఞప్తి చేశారు. తాను గెలిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు.

# జర్నలిస్టుల నినాదాలతో దద్దరిల్లిన నగరం....





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జర్నలిస్ట్ నినాదాలతో హైదరాబాద్ మహా నగరం దద్దరిల్లింది. సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ పిలుపుకు మంచి స్పందన వచ్చింది. రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు. జిల్లా తో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ కార్ల ర్యాలీతో మాసబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయానికి చేరుకున్నారు...ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులకు వారు ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకుల నిర్ణయం తీసుకుంటుందన్న ఆశభావం వ్యక్తం చేశారు.

# మహమ్మదాబాద్ ఐదవ వార్డు మెంబర్ నామినేషన్ వేసిన అశోక్ యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 03( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామపంచాయతీలో ఐదో వార్డు మెంబర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దంటిక అశోక్ యాదవ్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామపంచాయతీ ఐదవ వార్డు మెంబర్ గా నేను వార్డు అభివృద్ధి బరిలో పోటీల్లో నిలబడ్డాను కావున వార్డు సభ్యులు సహకరించి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రజల కోసం పనిచేస్తానని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# సమస్యలు పరిష్కరించక పోతే పోరాటం తీవ్రతరం చేస్తాం.....




**చలో హైదరాబాద్ కు రంగారెడ్డి జిల్లా నుండి భారీగా తరలిన జర్నలిస్టులు....**

**వందాలాదిగా తరలి వచ్చి విజయవంతం చేసిన జర్నలిస్టులకు ధన్యవాదములు తెలిపిన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సలీమ్, సత్యనారాయణ....**

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమిస్తామని రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం పాషా, కార్యదర్శిసత్యనారాయణ లు అన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహాధర్నా గ్రాండ్ సక్సెస్ అయిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, ఎల్బీనగర్ మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం అని ఇన్నాళ్లు వేచి చూసామని సమస్యలు పరిష్కరించకపోతే పోరుబాటనే ఎంచుకుంటామ న్నారు. నూతనంగా జర్నలిస్టులకు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వృత్తి కమిటీలు నియమించాలని చిన్న మధ్యతరగతి పత్రికలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అక్రమ నిర్మాణాలను సీజ్ చేసిన అధికారులు....




**మియాపూర్ ప్రభాత సూర్య :** 44 సర్వే నెంబర్ మక్త మహబూబ్ పేట్ లో పర్మిషన్ లేకుండా ఐదు అంతస్తుల బిల్డింగ్ లు కడుతున్న రెండు బిల్డింగులు సర్కిల్ 21 జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేయడాన్ని కాలనీవాసులు వాసులు అభినందిస్తున్నామన్నారు. ఇంకా అనేక బిల్డింగులు నిర్మాణం లో ఉన్నందున పర్మిషన్ లేకుండా కట్టే బిల్లింగ్ లను తక్షణమే సీజ్ చేయాలని వారిని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై డివిజన్ బెంచ్ ఎలాంటి నిర్మాణాలు చేపవద్దని ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు ఫ్లోర్లు ఆరు ఫ్లోర్లు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని బిల్డింగులు కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కన్స్ట్రక్షన్ లో ఉన్న మిగతా బిల్డింగులు కూడా సీజ్ చేయవలసిందిగా అక్కడి కాలనీవాసులు ఉన్నత అధికారులను వారు కోరారు.

# భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**దివ్యాంగులకు చేయూతనందించాలి...**

**చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ. గురువారావు**

**చౌటుప్పల్.డిసెంబర్ 03. ప్రభాత సూర్య :** దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా ప్రతి ఒక్కరూ వారికి చేయూతనందించి ఆదుకోవాలని చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు తెలిపారు. బుధవారం భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవంను నిర్వహించారు. మంగళవారం భవిత కేంద్రంలోని దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. బుధవారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంఈఓ గురువారావు హాజరై క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను, పండ్లు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు రవాణా బత్యంతో పాటు భోజన వసతులను సమకూర్చారు.ఈ సందర్భంగా ఎంఈఓ గురువా రావు మాట్లాడుతూ....



దివ్యాంగులకు ప్రభుత్వం చేపడుతున్న విద్యాపరమైన ,అదేవిధంగా ఫిజియోథెరపీ , ఉపకరణాలు, భవిత కేంద్రం నుండి అందించేటటువంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యుపిఎస్ బంగారుగడ్డ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మారయ్య , జి రమేష్ ఫిజియోథెరపిస్ట్, బి.రాజేంద్రప్రసాద్, ప్రత్యేక ఉపాధ్యాయులు, బి. రామచంద్రు , యాదమ్మ, చంద్రహంస, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి విరాళం

**శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి ? 1,00,000/- విరాళం అందజేసిన రాఘవేంద్ర శెట్టి**

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి లివనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ గురుస్వామి కీ.శే రంగయ్య గురుస్వామి కుటుంబ సభ్యులు విజయలక్ష్మీ వారి కుమారుడు రాఘవేంద్ర శెట్టి ( ఒక లక్ష రూపాయలు ) విరాళాన్ని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప క్షేత్రం లో నిర్మిస్తున్న ఉప ఆలయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా గతంలో రంగయ్య గురుస్వామి సంకల్పం మేరకు ప్రకటించి అయ్యప్ప సేవాసమితి గురుస్వామి శ్రీ గోపాల కృష్ణ గురుస్వామి, అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు , ఆలయ ప్రధాన అర్చకులు జంగం నటరాజ్ , విశ్వనాథం గంగాధర్, మణికంఠ రాజు, కండే నరేష్ , అందజేశారు. ఈ సందర్భగా ఆలయ నిర్వాహకులు వారి కుటుంభ సభ్యులను శాలువాతో సన్మానించి ఆశీర్వదించి ధన్యవాదములు తెలిపారు

## కొట్టాల గ్రామ సర్పంచ్ గా కట్టెల లింగయ్య ఏకగ్రీవం

**మర్రిగూడ డిసెంబర్3**
**ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలో కొట్టాల గ్రామపంచాయతీ సర్పంచిగా కాంగ్రెస్, సిపిఐ పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా కట్టెల లింగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండలంలో మొదటి ఏకగ్రీవం లింగయ్య మాట్లాడుతూ తమ విజయానికి సహకరించిన ప్రజలకు పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే తన ధ్యేయంగా ఈ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు



## నామినేషన్ల స్వీకరణలో జాగ్రత్తలు: కలెక్టర్

హన్మకొండ,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో సిబ్బంది దజాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ సూచించారు. మూడో విడత పంచాయతీ నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కాగా, దామెర మండల కేంద్రంతోపాటు ఓగ్లాస్పూర్ క్లస్టర్ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ వేసే అభ్యర్థులు సరైన పత్రాలు జత చేసేలా చూడాలన్నారు. ఓటరు జాబితా నామినేషన్ కేంద్రంలో అందుబాటులో ఉంచాలని, ఎటువంటి లోపాలకు తావులేకుండా ఉండాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీఓ కల్పన, ఎంపీవో రంగాచారి, తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి మెడికల్ కాలేజీలో ర్యాగింగ్

**విద్యార్థుల మధ్య పరస్పరం గొడవ**

సంగారెడ్డి,డిసెంబరు3 (ఆర్ఎన్ఎ):సంగారెడ్డి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ ని సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. ఎందుకు ర్యాగింగ్ చేస్తున్నారంటూ సీనియర్స్ పై విద్యార్థి సోదరుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆగ్రహంతో శాంతినగర్ లోని విద్యార్థి ఇంటికి వెళ్లి మరి సీనియర్స్ దాడి చేశారు. దీంతో సీనియర్లు, జూనియర్ల మధ్య గొడవ జరిగింది. ఒకరినొకరు కొట్టుకున్నారు. ఈ గ్యాంగ్ వార్ లో ఓ విద్యార్థికి చేయి విరిగగా, మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. అయితే, ఈ గొడవపై పోలీసులకు కాలనీ వాసులు సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ ఘర్షణకు కారణమైన వారిని పట్టుకుని సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. ఇక, సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ను నిరోధించడానికి కాలేజీ యాజమాన్యం యాంటీ-ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీతో పాటు పోలీసులు కూడా ర్యాగింగ్కు వ్యతిరేకంగా అవగాహన కల్పించాలని తెలిపారు.







# దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలో కలెక్టర్ పి. ప్రావిణ్య**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 3:** దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాలలో విజయాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ,దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, అప్పుడే వారు అనుకున్నది సాధించ గలుగుతారన్నారు. అన్ని రంగాలలో దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుతు న్నారని పేర్కొన్నారు. దివ్యాంగులు సంతోషంగా సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని సూచించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.జిల్లాలో దివ్యాంగుల పిల్లల కోసం ఐఆర్సి సెంటర్ను ఏర్పాటు చేశామని, అన్ని వసతులతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఎస్హెచ్ఈ ద్వారా పీడబ్ల్యుడి గ్రూప్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని అన్నారు.జిల్లా స్థాయి కమిటీ సమావేశం రెగ్యులర్గా ప్రతి క్వార్టర్



నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డీ డబ్ల్యూఓ కు సూచించారు.అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయా క్రీడలలో ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. అంతకుముందు దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సౌజన్య ,సిడిపిఓలు,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రవీణ్, జుబేదా, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు,దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులను పకడ్బందీగా నమోదు చేయాలి

**జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 3 :** ఎన్నికల ప్రచార ఖర్చులను పోటీచేసే అభ్యర్థులు పకడ్బందీగా, స్పష్టంగా నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ సూచించారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు పూర్తి ఖర్చుల రికార్డులతో వ్యయ పరిశీలకుల పరిశీలనకు మూడుసార్లు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. 2011 జనాభా లెక్కల మేరకు 5 వేలకు పైగా జనాభా గల గ్రామపంచాయతీ లలో సర్పంచి అభ్యర్థి గరిష్ట వ్యయపరిమితి రెండు లక్షల 50 వేలు కాగా, వార్డు మెంబర్లకు 50 వేల వ్యయ పరిమితి గలదని తెలిపారు.5 వేల లోపు జనాభా గల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి గరిష్ట వ్యయ పరిమితి 1.5 లక్షలు, వార్డ్ మెంబర్ కు 30 వేలు మాత్రమేనని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక తహసిల్దార్ దగ్గర అనుమతి పొందాలని తెలిపారు. అనుమతి లేకుండా వినియోగించి నట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎన్నికలలో ఖర్చు చేసే ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసాను తమ ఖర్చుల ఖాతాలో చూపించాలని చెప్పారు.మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న సంగారెడ్డి, కంది కొండాపూర్ ,సదాశివపేట పటాన్చెరు, గుమ్మడిదల, హత్నూర మండలాలకు సంబంధించి డిసెంబర్ 4 న మొదటి విడత, డిసెంబర్ 6న రెండవ విడత, డిసెంబర్ 9న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఖర్చుల లెక్కలను పరిశీలిస్తారని, ఆయా తేదీలలో సంబంధిత మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఉదయం 10 నుండి 5 గంటల మధ్య పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలనకు హాజరుకాని అభ్యర్థికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. నోటీసులకు సరియైన సంజాయిషీ లేనట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

## అమెరికాలో తల్లీబిడ్డల హత్య కేసు

**హంతకుడు నజీర్ హమీద్పై రివార్డు ప్రకటన**

న్యూయార్క్,డిసెంబరు3 (ఆర్ఎన్ఎ): అమెరికాలో ఎనిమిదేళ్ల క్రితం కుమారుడితో సహా దారుణ హత్యకు గురైన శశికళా నర్రా మర్డర్ కేసు నిందితుడిపై రివార్డ్ ప్రకటిస్తూ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును ఛేదించే క్రమంలో గత నెలలో నజీర్ హమీద్ను నిందితునిగా తేల్చిన దర్యాప్తు బృందం.. ప్రస్తుతం అతను పరారీలో ఉండటంతో అతడి ఆచూకీ తెలిపిన వారికి యాభై వేల అమెరికన్ డాలర్ల ప్రోత్సాహకం ఇస్తామని పేర్కొంది. అమెరికా న్యూజెర్సీలోని మాపుల్షేడ్ లో 2017 మార్చి 23న.. ఆంధ్రప్రదేశ్ కు చెందిన 40ఏళ్ల శశికళా నర్రా, ఆమె ఏడేళ్ల కుమారుడు అనీశ్ సాయిలు ఇంట్లో దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసులో తొలుత భర్త హనుమంత రావు నర్రాపై అనుమానం వ్యక్తం చేసిన అధికారులు.. ఆ తర్వాత గత నవంబర్లో ల్యాప్టాప్ ఆధారంగా అసలు నిందితుడిగా నజీర్ హమీద్ను తేల్చారు. అయితే.. అతను హత్య జరిగిన ఆరు నెలలకే భారత్కు తరలిపోయి.. ప్రస్తుతం అక్కడే తలదాచుకుంటున్నట్టు అమెరికా అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే హమీద్పై అరెస్ట్ వారెంట్ జారీచేసినట్టు ఎఫ్బీఐ తెలిపింది. దీంతో పాటు అతడిని మోస్ట్ వాంటెడ్ నిందితుల జాబితాలో చేర్చి, ఆచూకీ తెలిపిన వారికి 50వేల డాలర్లు ఇస్తామని వెల్లడించింది. అయితే.. ఈ హత్యకు సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి కచ్చితమైన కారణాలూ తెలియరాలేదని దర్యాప్తు బృందం తెలిపింది. ఇంకా దర్యాప్తు కొనసాగుతుండటంతో మృతురాలి భర్త హనుమంతరావు కార్యకలాపాలపై నిఘా ఉంచినట్లు బర్లింగ్టన్ కౌంటీ ప్రాసిక్యూటర్ కార్యాలయ(ఃబీసెతినిణబినీని అనీబీనిబా అధికారులు స్పష్టం చేశారు. ఇండియాలో తలదాచుకుంటున్న హమీద్ను అమెరికాకు రప్పించేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు.

# బెంగాల్లో సర్ సక్రమంగా సాగేలా చూడండి

**బిజెపి ఎంపిలకు మోడీ హితోక్తులు**

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారని సమాచారం. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.




# జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం, ఐడియా పిచ్చింగ్ పోటీల నిర్వహణ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 3 :** బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బివిఆర్ఐటి ) లో డిపార్ట్మెంట్ ఆఫ్ బయో మెడికల్ ఇంజనీరింగ్ విభాగం డిసెంబర్ నెల 3వ తేదీని పురస్కరించుకొని అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. 2025 సంవత్సరం ముఖ్య ఉద్దేశం "సామాజిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి వైకల్య సమ్మిళిత సమాజాలను పెంపొందించడం" అనే ఉద్దేశంతో ప్రారంభమైనది. కావున ఈ దినోత్సవం రోజున ప్రపంచవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే మాట్లాడుతూ "పవరింగ్ టుమారో: ఇన్నోవేషన్, ఇంటెలిజెన్స్, ఇంపాక్ట్ ఇన్ ది ఫ్యూచర్ ఎనర్జీ ల్యాండ్స్కేప్" అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు, ఇంధన రంగాన్ని రూపొందించడంలో ఐ ఈ ఈ ఈ పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ సునీత దేవి, హెడ్ డిపార్ట్మెంట్ అఫ్ రిహాబిలిటేషన్ అఫ్ సైకాలజీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ అఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్టుల్ దిసబిలిటీస్, హైదరాబాద్, విశిష్ట అతిథులుగా డి.రఘు, ఫౌండర్ అఫ్ క్రైటికి ఇన్నోవేషన్స్, , హైదరాబాద్, శ్రీ తరుణ్ హెడ్ ఆపరేషన్స్ రైసింగ్ సన్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్, హైదరాబాద్ పాల్గొన్నారు. అతిదుల మద్దతుతో, నూతన ఆవిష్కరణలతో , నూతన ఆలోచనలతో విద్యార్థులకి కొత్త సాంకేతిక పద్దతుల ద్వార మనషిక విద్యార్ధులకు సహాయపడే విదముగా క్రుషి చేయిలి అని చెప్పారు. నిత్యజీ వితములో వికలగులకు ఏ విదముగ సహాయ పడగలమో ఉదాహరణ ద్వార విద్యార్థిని విద్యార్థులకి వివరించారు. బివిఆర్ఐటి కళాశాల నందు సహాయక సాంకేతికత ల్యాబ్ ( ఏ టి ఎల్ ) ను 2009లో ఎంతో దురదృష్టితో తమ కళాశాల నందు శ్రీ విష్ణు విద్యాసంస్థల ఛైర్మన్ కె విష్ణు రాజు ఎంతో ముందు చూపుతో ప్రారంబించారు. ఏటీఎల్ ఏటీఎల్ద్వార మానసిక బుద్ధి మాంద్యత అంగవైకల్యం గల వారికి సాయం చేసేందుకు ఈ ఏటీఎం కేంద్రం సహాయ పడుతోంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ K%.లక్ష్మీ ప్రసాద్ కళాశాల వివిధ విభాగ అధిపతులు, ( హెచ్వోడిస్ ), డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, , ఇంజనీరింగ్ కళాశాల ల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ బాపిరాజు , .సురేష్, ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

# చదువులతోపాటు ఆటలలో కూడా రాణించాలి

## ఏది సాధించాలన్న విద్యార్థి దశనే కీలకం.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి..

## ఇష్ట ఫెస్ట్ లో కే రాజయ్య.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 3 :** పటాన్చెరు మండలంలోని ఇంద్రేశంలో గల గ్రౌండ్లో గత మూడు రోజుల నుంచి ఇష్ట విద్యాసంస్థల ఫెస్ట్ కార్య క్రమము నిర్వహిస్తు న్నారు. ఈరోజు ఈ ఫెస్ట్ కార్యక్రమానికి ఉదయం ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య హాజరై కబడ్డీ పోటీని ప్రారంభించారు, క్రీడాకారులందర్నీ పరిచయం చేసుకున్న తర్వాత టాస్ వేసి ఆటను ప్రారంభించారు అనంతరం కే రాజయ్య మాట్లాడుతూ ఇష్ట విద్యాసంస్థలు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని ఆయన అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడానికి ఇది దోహదపడుతుందని ఆయన అన్నారు. జీవితంలో ముఖ్యమైనది విద్యార్థి దశననీ ఆయన అన్నారు. విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా ఆటలలో మిగతా రంగాలలో కూడా పాల్గొనాలని అప్పుడే నైపుణ్యం బయటకు వస్తుందని ఆయన అన్నారు. పోటీలలో పాల్గొనడానికి భయపడకూడదని ఆయన అన్నారు. పోటీలలో పాల్గొంటేనే పట్టుదల, కసి పెరుగుతుందని ఆయన అన్నారు. అలాగే ఓడిపోయిన వాళ్ళు నిరుత్సాహనికి గురి కాకూడదని ఆయన అన్నారు. ఆటలలో ఉన్నట్లే జీవితంలో కూడా గెలుపు ఓటములు చాలా ఉంటాయని, భవిష్యత్తుకు ఇది పునాదిగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 40 పైన ఈవెంట్స్ నిర్వహించడం చాలా మంచి విషయమని ఆయన అన్నారు. చాలా రకాల ఈవెంట్స్ నిర్వహించి విద్యార్థుల నైపుణ్యాన్ని బయటకి తీయడం ఇష్ట సంస్థల వారికే సాధ్యమని ఆయన అన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 03( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్p పార్టీ సీనియర్ నాయకులు సూరపల్లి వెంకటేష్ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఈ కార్యక్రమాల యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, మాజీ వార్డ్ నెంబర్ ఎండి ముస్తఫా ఖాన్, బొమ్మరబోయిని రవి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, రఘు నాయక్, కడారి యశ్వంత్ యాదవ్, ఎండి హర్షద్,బాల్గురి శివ, బల్గూరి నవీన్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, బానోతు కిరణ్ నాయక్,ఎండి వాజిద్, తదితరులు పాల్గొన్నారు

# శిల్ప కళాతోరణం ఉప్పల్ మినీ శిల్పారామం

## 42 స్టాల్స్ లో వివిధ కళాఖండాలు ఏర్పాటు ...మేనేజర్ జగదీష్ తో ఉప్పల వెంకటేష్ ప్రత్యేక ఇంటర్వ్యూ




**ఉప్పల్, డిసెంబర్ 03(ప్రభాత సూర్య):** 2019 సంవత్సరంలో ఉప్పల్ మినీ శిల్పారామం ఏర్పాటు చేశారు,ఈ మినీ శిల్పారామంనకు సుచరిత ప్రభుత్వ పి.ఆర్.ఓ గా విధులు నిర్వహిస్తున్నారు, అలాగే స్పెషల్ ఆఫీసర్ గా కిషన్ రావు పర్యవేక్షణ లో జగదీశ్ మేనేజర్ గా ఉన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటలవరకు మినీ శిల్పా రామము తెరిచే ఉంటుంది. చిన్నపిల్లలకు ఆటలకు సంబంధించిన పరికరాలు వగైరాలతో పాటుగా,నైట్ లైటింగ్స్ తో వాటర్ పాలింగ్ చూడ ముచ్చటగా ఉంటుదని మేనేజర్ జగదీష్ తెలియజేశారు. మినీ శిల్పా రామంలో 42 రన్నింగ్ స్టాల్స్ ఉన్నాయన్నారు. వీటిలో వివిధ కళారూపాలకు చెందిన వస్తువులు అందుబాటులోఉంటాయన్నారు. ప్రతి గృహానికి కావాల్సిన అందమైన వస్తువులు శిల్పారామంలోని స్టాల్స్ లో లభిస్తాయని ఆయన చెప్పారు. ప్రతి శని, ఆదివారాల్లో కల్చరల్ ప్రోగ్రామ్స్ జరుగుతుంటాయని. ఈ ప్రోగ్రామ్స్ లో పిల్లలు, పెద్దలు అందరూ కలిసి హోల్లాదాన్ని పొందుతుంటారని వారన్నారు. అలాగే దసర,సంక్రాంతి పండుగలకి ముగ్గులు,డూ..డూ బసవన్న విన్యాసాలు,వివిధ కళాకారులచే వారు చేసే కళారూపా విన్యాసాలు, దసరా, దీపావళి పండుగల్లో హిస్టారికల్ మేళలు కన్నుల పండుగలా జరుపుతామని మేనేజర్ తెలియజేశారు. అంతే గాకుండా తెలంగాణ జిల్లాల నుండి క్రాఫ్ట్ కళలకు సంబంధించిన, సాంప్రదాయ, సంస్కృతిక కళారూపాలతో తయారు చేసిన వివిధ వస్తువులు ఇచ్చట అందుబాటులో దొరుకుతాయని వారన్నారు. కాబట్టి హైదరాబాద్ లోని ప్రజలందరు కుటుంబ సభ్యులతో కలిసి ఈ మినీ శిల్పకళ పార్కును సందర్శించోచ్చని వారు తెలియజేశారు, అంతే కాకుండా ఈ శిల్పకళలో యాంపిథియేటర్ ఉందని, ఈ ఓపెన్ థియేటర్ లో 1500 ల మంది కూర్చునే సౌకర్యం కలిగి ఉందని,ఇక్కడ స్పెషల్ ఈవెంట్స్ కూడా జరుగుతుంటాయని తెలిపారు. కలంకారి శిల్పాలు, ఆదిలాబాద్ కర్ర బొమ్మలు, మట్టితో చేసిన అందమైన వస్తుసామగ్రి, చేనేత కార్మికులచే తయారు చేయబడిన వివిధ రకాల చీరలు, గాజులు, పింగాణీ వస్తువులు, అనేక కుటీర పరిశ్రమల నుండి తయారైన రకరకాలుగా ఉత్పత్తి చేసిన అందమైన పరికర వస్తువులు లభిస్తాయని తెలిపారు. కాబట్టి ప్రజలందరూ ఖచ్చితంగా ఉప్పల్ మినీ శిల్పారామం ను సందర్శించాలని మేనేజర్ జగదీష్ తెలియజేశారు.

# రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు




**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి, కాంగ్రెస్

# నాయకులు, కార్యకర్తలు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 3 :** నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కృష్ణ, పలువురు కాంగ్రెస్ ,బీజేపీ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శివంపేట మండలం పాంబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ, బిజెపి పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. హత్నూర మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీజేపీ నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో సుమారు 70 మంది కాంగ్రెస్, బీజేపీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారి అందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి





## ప్రతి ఒక్క లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు

### ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు

### హుస్నాబాద్‌లో బహిరంగ సభలో మంత్రి వివేక్

సిద్దిపేట::ఐదేళ్లలో ప్రతి ఒక్క లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. పేదల కోసం రేషన్ కార్డుపై సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ÷ర్ అయ్యారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లుఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్లో కేసీఆర్ కుటుంబ సభ్యులు తమ ఆస్తులు పెంచుకుని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు మంత్రి వివేక్. బీఆర్ఎస్ అప్పులకు నెలకు రూ. 5 వేల కోట్ల మిత్తీలు కడుతున్నామని చెప్పారు. యంగ్ ఇండియా స్కూళ్లతో విద్యారంగంపై భారం తగ్గుతుందన్నారు. హుస్నాబాద్ లో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సర్కార్ చేసిన అభివృద్ధితోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలిచిందన్నారు వివేక్. కేటీఆర్ ఒక ఫెయిల్యూర్ లీడర్ అని..ఆయన నాయకత్వంలో పనిచేయాలో లేదో ఆ పార్టీ కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు.

## సభా హక్కుల ఉల్లంఘన ఇస్తే గట్టిగా జవాబిస్తా

### కుక్క వ్యవహారంపై రేణుకా చౌదరి ఘాటు స్పందన



న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ ఎంపీ రేణుకా చౌదరి తన కారులో ఒక కుక్కను తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి రావడం ఇటీవల సంచలనమైంది. ఎంపీలకు కల్పించిన హక్కులకు ఇది విరుద్ధమని బీజేపీ దీనిపై మండిపడగా, ఆమెపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టనున్నారనే ప్రచారం జరిగింది. దీనిపై పార్లమెంటు వెలుపల ఆమెను మీడియా బుధవారంనాడు ప్రశ్నించినప్పుడు ఆమె 'బౌ బౌ' అంటూ రియాక్షన్ ఇచ్చారు. 'ఇంతకంటే ఏమి చెప్పాలి? తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చూద్దాం. సమస్య ఏముంది? అది వచ్చినప్పుడు గట్టి సమాధానమిస్తాను' అని చెప్పారు. పార్లమెంటు సమావేశాల రేణుకా చౌదరి కారులో ఒక శునకాన్ని తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి వచ్చారు. వెంటనే భద్రతా సిబ్బంది ఆ కుక్కను వెనక్కి పంపేశారు. తాను రోడ్డుపై వస్తున్నప్పుడు రెండు వాహనాలు ఢీకొని మధ్యలో కుక్కపిల్ల కనిపించిందని, అది గాయపడి ఉంటుందని భావించి కారులో తీసుకువచ్చానని, ఇక్కడకు వచ్చిన వెంటనే ఆ కుక్కను తన ఇంటికి పంపించేశానని చెప్పారు. ఇందులో సమస్య ఏముందని ప్రశ్నించారు. రేణుకా చౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టడంతో ఆమె తిరిగి స్పందించారు. కాలుష్యంతో జనం చనిపోతున్నారు. దానిపై ఎవరికీ ఎలాంటి బాధ లేదు. బీఎల్ఓలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయి. అయినా వాళ్లకు ఎలాంటి పట్టింపూ లేదు. కార్మిక చట్టాలు రుద్దుతున్నారు. సంచార్ సాథీ యాప్ బలవంతంగా మనపై రుద్దుతున్నారు. కానీ రేణుకా చౌదరి కుక్క అందరికీ ఆందోళనకరమైన విషయంగా కనిపిస్తోంది. ఇంతకంటే ఏమి చెప్పాలి? మూగజీవాలను నేను ప్రేమిస్తూనే ఉంటాను' అని అన్నారు. పార్లమెంటు ఆవరణలోకి కుక్కలు రాకూడదనే నిషేధం ఏదీ లేదని, అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ఒకసారి ఎద్దులబండిపై వచ్చారని గుర్తుచేశారు.

## ఏపీకి నక్షా కింద రూ.125 కోట్లు మంజూరు

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి

అమరావతి: కేంద్ర ప్రభుత్వం ఏపీకి నక్షా కింద రూ.125 కోట్లు మంజూరు చేసిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. నక్షా కార్యక్రమం కింద పట్టణ భూసమీకరణ వ్యవస్థను ఆధునికీకరించడంలో చూపిన ప్రగతికి కేంద్రం ఈమేరకు నిధులు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. 10 పట్టణ స్థానిక సంస్థల్లో చూపిన విశేష పురోగతికి గుర్తింపుగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ విషయాన్ని 'ఎక్స్' ద్వారా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ప్రధాని మోదీ దూరదృష్టి, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో పాలనను మరింత బలపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పెమ్మసాని అన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీచేసే నక్ష ప్రాజెక్టుకు రాష్ట్రంలో పది పుర, నగరపాలక సంస్థలను కేంద్రం ప్రయోగాత్మకంగా ఎంపిక చేసింది. 2026 మార్చి నెలాఖరులోగా ప్రాజెక్టు పూర్తిచేసి ప్రజలకు కార్డులు ఇస్తారు. రెండోదశలో మరికొన్ని పట్టణాలు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. నగరాలు, పట్టణాల్లో భూములు, స్థలాలపై కచ్చితమైన రికార్డుల తయారీ, ఉన్న రికార్డుల నవీకరణ ద్వారా వివాదాలకు పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో జాతీయ జియో స్పేషియల్ పరిజ్ఞానం ఆధారంగా పట్టణ ఆవాసాల్లో భూ సర్వే (నక్ష) పేరుతో కేంద్రం ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ ఏడాది ప్రారంభించింది.

# కోతులను పారదోలే వారే ఓట్లకోసం రండి

### రేగొండ గ్రామంలో పోస్టర్ వేసిన యువత.. కోతుల బెడద తప్పించే వారికే ఓటేస్తామని హెచ్చరిక



**జయశంకర్ భూపాలపల్లి:** సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. మరోవైపు ప్రజలు కూడా ప్రధాన సమస్యలపై నిలదీస్తున్నారు. సాధారణంగా సర్పంచ్ అభ్యర్థులు ఓట్లు అడగడానికి వస్తే.. ఎవరైనా తమ ఊరిని అభివృద్ధి చేయాలని అడుగుతారు. విద్యుత్, నీటి కొరత వంటి సమస్యలను పరిష్కారం చేయాలని కోరతారు. అయితే.. రేగొండ మండల ప్రజలు మాత్రం ఓ విచిత్ర కోరిక కోరారు. ఆ ఊర్లో వానరాల బెడద అధికమవడంతో.. ముందుగా వాటిని తరిమేయాలని సర్పంచ్ అభ్యర్థులను వేడుకుంటున్నారు. కోతులను ఊరి నుంచి దాటించాకే ఓట్ల ప్రచారం కోసం రండి.. లేదంటే ఓట్లు అడగవద్దని బహిరంగంగా పోస్టర్ కూడా వేశారు. ఆ పోస్టర్లో ఇంకా ఏముందంటే... 'మా ఓటును అమ్మేది లేదు.. కోతులను తరిమి ఓట్లు అడిగేందుకు రండి. ప్రలోభాలకు లొంగి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయొద్దు. వజ్రాయుధం లాంటి ఓటుతో గ్రామీణాభివృద్ధికి బాటలు వేద్దాం. ఊరంతా వానరాల దాడుల్లో గాయాలైన బాధితులే. పత్తి, వరి, మిరప పంటలు.. కోతుల చేష్టలతో ఇంటికి చేరడం లేదు. రేగొండ మండల కేంద్రమైన మా గ్రామంలో పెద్ద సార్లు, పెద్ద పెద్ద లీడర్లు తిరుగుతున్నా.. మా గోడును పట్టించుకునే నాథుడే లేకుండాపోయారు. ఎన్నికల వేళ మా ఇల్లు తొక్కే నాయకుల్లారా.. కోతులను తరిమి ఎన్నికకు ముందే అభివృద్ధికి శ్రీకారం చుట్టి.. మీ చిత్తశుద్ధిని చాటుకోండి.' అని స్థానిక ఇన్‌స్పైర్ యూత్ అసోసియేషన్ తరఫున ఓ పోస్టర్‌లో రాసిపెట్టి అందరికీ కనిపించేలా వీధిలో గోడకు అతికించారు. రేగొండలో గోడకు అతికించిన పోస్టర్ ప్రస్తుతం.. ఈ ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దీన్ని బట్టి ఆ ఊరి ప్రజలు కోతుల ద్వారా ఎంతగా ఇబ్బందులకు గురవుతున్నారో అర్థమవుతోందని నెట్టింట చర్చించుకుంటున్నారు. వారి న్యాయబద్ధమైన కోరికను నెరవేర్చి సర్పంచ్ అభ్యర్థులు చిత్తశుద్ధి చాటుకోవాలని పలువురు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతకు నామినేషన్ల గడువు మంగళవారంతో ముగిసింది. 193 మండలాల్లోని 4,332 గ్రామ పంచాయతీలు; 38,342 వార్డులకు సంబంధించిన నామినేషన్లను స్వీకరించారు. రెండో విడత నామినేషన్లను బుధవారం పరిశీలిస్తారు. డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. అదే రోజు పోటీకి అర్హులైన అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తారు. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈనెల 14న జరగనున్నాయి. ఆరోజు మధ్యాహ్నం తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు.

## తొలి విడత సర్పంచ్ ఎన్నికలు.. నేడు తుది సమరం షురూ ! ......

### ఉపసంహరణ గడువు బుధవారం నాటితో పూర్తి....

### డిసెంబర్ 11న తొలి విడుత పోలింగ్, అదే రోజు ఫలితాలు...

**రాజన్న సిరిసిల్ల:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం తుది దశకు చేరుకుంది.తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల, ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 3 నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో, ఎన్నికల బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితాను అధికారులు అధికారికంగా ప్రకటించనున్నారు. నామినేషన్ల పరిశీలన, అప్పీళ్ల ప్రక్రియ అనంతరం నేడు ఉపసంహరణతో ఎన్నికల చిత్రణ పూర్తిగా స్పష్టం కానుంది.. మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న 5 మండలాల పరిధిలోని 85 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలు 748 వార్డ్ సభ్యుల కోసం ఆశావహులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.అయితే,నామినేషన్ల పరిశీలనలో కొన్ని పత్రాలు తిరస్కరణకు గురికావడం, మరికొందరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో, సాయంత్రం 3గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా వివరాలను రిటర్నింగ్ అధికారులు (ఆర్.ఓ.) ప్రకటించనున్నారు.పలు గ్రామాల్లో ముఖ్య పార్టీల మద్దతుదారులు బరిలో ఉండగా, కొన్ని చోట్ల స్వతంత్ర అభ్యర్థులు కూడా బలమైన పోటీని ఇస్తున్నారు. ఉపసంహరణ తర్వాత పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల వివరాలను కూడా అధికారులు వెల్లడించే అవకాశం ఉంది. తొలి విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 11, గురువారం పోలింగ్ జరగనుంది.పోలింగ్ సమయం: ఉదయం 7



గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్దే ఓట్లులెక్కించి, వెంటనే ఫలితాలను.ప్రకటించనున్నారు ఫలితాల వెల్లడి అనంతరం గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో ఉప సర్పంచ్‌ను ఎన్నుకుంటారు పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఎన్నికల అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.ఈ రోజు తుది జాబితాప్రకటనతో ప్రచారం మరింత వేడెక్కనుంది పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ గెలుపు కోసం తదుపరి వ్యూహాలను రూపొందించుకోవడంలో నిమగ్నమయ్యారు.

## ఇండిగో విమాన సేవల్లో అంతరాయం

### షెడ్యూల్‌ను సర్దుబాటు చేసిన సంస్థ.. అంతరాయంపై ప్రయాణికులకు క్షమాపణలు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా తమ విమాన సేవల్లో అంతరాయం ఏర్పడటంపై 'ఇండిగో' సంస్థ స్పందించింది. ఈ వ్యవహారంపై ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు రానున్న 48 గంటల పాటు తమ షెడ్యూల్‌లో సర్దుబాట్లు చేయడం ప్రారంభించి నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇందులో భాగంగా కొన్ని విమానాల రద్దు, మరికొన్నింటిని రీషెడ్యూల్ చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బుధవారం దేశవ్యాప్తంగా 100కుపైగా 'ఇండిగో' విమానాలు రద్దయినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. 'రెండు రోజులుగా మా విమాన కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయం కలిగింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు. చిన్నపాటి సాంకేతిక లోపాలు, శీతాకాలానికి సంబంధించిన షెడ్యూల్ మార్పులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పెరిగిన రద్దీ, అప్‌డేట్ చేసిన సిబ్బంది రోస్టరింగ్ నియమాలఅమలు వంటి కారణాలు ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. ప్రయాణికులకు అసౌకర్యాన్ని తగ్గించేందుకు, పరిస్థితిని వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు మా బృందాలు 24 గంటలూ పనిచేస్తున్నాయి.

## రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ప్రధానమంత్రి కి ఆహ్వాన పత్రిక

### అందజేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 8, 9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఢిల్లీ పార్లమెంట్ భవన్ ప్రధానమంత్రి కార్యాలయంలో మోదీ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశిత వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా, తనవంతుగా తెలంగాణ దేశ ఆర్థిక ప్రగతిలో తోడ్పాటును అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 దార్శనిక పత్రం రూపొందించినట్టు ముఖ్యమంత్రి వివరించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని సమగ్రమైన ప్రణాళికలతో రోడ్ మ్యాప్‌ను రూపొందించినట్టు చెప్పారు.వివిధ రంగాల్లో నిష్ణాతులు, నిపుణులు, నీతి ఆయోగ్ సలహా సూచనలను క్రోడీకరించి మేధోమథనం అనంతరం విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్టు చెప్పారు.తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఫలితాలు సాధించడంలో, అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రధానమంత్రి ని కోరారు.హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిందని, రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్గా చేపట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు ఆర్థిక పరమైన అనుమతులు, అలాగే దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు.రీజనల్ రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్‌ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు నాలుగు వరుసల ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

# తెలంగాణ రైజింగ్‌తో ఆర్థికాభివృద్ధి సాధ్యమేనా ?

## లక్ష్యాలను అనుకున్నట్లుగా తీసుకెళ్లే సామర్థ్యం ముఖ్యం

తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్త ఇచేసుకోబోతోంది. ఈ క్రమంలో 'తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్' రూపొందిస్తోంది. భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలు. అభివృద్ధిపై ఇందులో ప్రస్ఫుటంగా ప్రస్తావించ నున్నారు. ఏరకంగా ముందుకు వెళుతున్నదీ వివరించనున్నారు. అయితే ఇది అంత ఆషామాషీ విషయం కాదు. ఇప్పటికే నిధుల కొరత, అప్పుల ఊబిలాంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించాలి. ఇందుకు ఆర్థిక కట్టుబాట్లు కూడా అవసరం. ఇవన్నీ లేకుండా ఇంత పెద్ద లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం అంత సులువు కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, భవిష్యత్ పాలసీ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలని నిర్ణయించింది. తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్'పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ డాక్యుమెంట్‌కు 'రైజింగ్ 2047'గా నామకరణం చేశారు. గతాన్ని అనుభవంగా తీసుకుని, ఆ అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూనే భవిష్యత్‌కు అడుగులు వేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు ప్రకటించారు. పాలసీలలో పెరాల్సిస్ వస్తే రాష్ట్ర భవిష్యత్ తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు. ఈ పాలసీ డాక్యుమెంట్ తయారీలో భాగంగా, తాము ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ వంటి ప్రముఖ సంస్థల సలహాలు కూడా తీసుకున్నట్లు వెల్లడించారు. విజన్‌లో భాగంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే తెలంగాణను మూడు ప్రధాన ఆర్థిక విభాగాలుగా వర్గీకరించారు. తెలంగాణ ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్రంలోని ప్రాంతాలను మూడు విభాగాలుగా విభజించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా పరిగణించబోతున్నారు. గతంలో ఔటర్ లోపలి ప్రాంతంలో ఉన్న నాలుగు విభాగాల గందరగోళం తొలగిపోతుందని, కాలుష్య రహిత నగరంగా ఉండాలంటే ఈ ప్రాంతాన్ని 'క్యూర్' చేయాల్సిందేనని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు బయటి నుండి ఆర్‌ఆర్‌ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. 360 కి.మీ. పొడవైన ఆర్‌ఆర్‌ఆర్‌కు కేంద్రం అంగీకారం తెలిపిందని, ఇది నగరానికి రెండో అర్బన్ రీజియన్‌గా మారుతుందని భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేలతో పాటు, బుల్లెట్ ట్రైన్ వేయడానికి కేంద్రం నుండి అనుమతి తెచ్చామని, హైదరాబాద్-బెంగుళూరు మధ్య కనెక్టివిటీని పెంచి అభివృద్ధిని సిద్ధం చేస్తున్నామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఆర్‌ఆర్‌ఆర్ బయటి నుండి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. ఆదాయం పెంచాలి? పేదలకు పంచాలి అనేది తమ ప్రభుత్వ విధానమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ సమస్య లేకపోయినా, పోషకాహార సమస్య ఉందని, దాన్ని ఎలా పరిష్కారం చేయాలనే దానిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ గ్రామాలకు చేరినప్పటికీ, ఇప్పుడు నాణ్యమైన విద్య, సాంకేతిక విద్య అందించడంపై దృష్టి పెట్టామని, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణను 'నాలెడ్జ్ హబ్'గా మారిస్తే, పెట్టుబడులు, కంపెనీలు క్యూ కడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఎయిర్‌పోర్టుల విస్తరణలో భాగంగా వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో కొత్త ఎయిర్‌పోర్టులు తెస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇవన్నీ సకారాం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నదే తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా చెబుతున్నారు. అయితే ఇది ఎంతవరకు సాకారం అవుతుందన్నది ప్రభుత్వ చిత్తశుద్ధిని పట్టి ఉంటుంది.

**తెలంగాణలో కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి రెండేళ్లు కావస్తోంది. కానీ పూర్తి స్థాయి క్యాబినెట్ మాత్రం కొలువు తీరలేదు. అయితే, మంత్రివర్గ పూర్తి స్థాయి విస్తరణ దిశగా కాంగ్రెస్ సర్కార్ అడుగులు వేస్తోంది. డిసెంబర్ తొలి వారంలోనే మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుత మంత్రుల్లో కొందరికి ఉద్వాసన పలికి, మరికొందరికి అమాత్యుల పట్టం కట్టవచ్చని హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు.**



# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్...

అయితే, అమాత్యులుగా ఎవరు 'ఇన్', ఎవరు 'ఔట్' అన్న ఉత్కంఠ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. మంత్రుల శాఖల్లోనూ మార్పు ఉంటుందన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక సందర్భంలో కాంగ్రెస్ హైకమాండ్ మైనార్టీ కోటాలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టింది. గత కొన్నాళ్లుగా మైనార్టీ వర్గానికి మంత్రి పదవి దక్కలేదన్న చర్చకు అజారుద్దీన్ ద్వారా ఫుల్ స్టాప్ పెట్టింది. దీంతో ప్రస్తుతం తెలంగాణ మంత్రుల సంఖ్య 16కు చేరింది. చట్ట ప్రకారం 18 మంది మంత్రులుగా పదవీ స్వీకారం చేయాల్సి ఉంది. మరో రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. మిగిలి ఉన్న ఈ రెండు స్థానాలను భర్తీ చేయడం ద్వారా అన్ని వర్గాలను, ప్రాంతాలను సంతృప్తి పరచాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సామాజిక న్యాయ సూత్రాన్ని అనుసరించి ఈ రెండు బెర్తులను ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ లేదా బీసీ వర్గాలలోని కీలకమైన ఉపవర్గాలకు కేటాయించే అవకాశం ఉందని కాంగ్రెస్ ముఖ్య నేతలు చెబుతున్నారు. అయితే, ఈ బెర్తులు దక్కించుకోవడానికి సీనియర్ నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్, ఆది శ్రీనివాస్, విజయశాంతి వంటి కీలక నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒక మహిళకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని కూడా అధిష్టానం పరిశీలిస్తోందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విస్తరణ కేవలం రాజకీయంగానే కాకుండా, రాష్ట్ర పరిపాలనను మరింత చురుకుగా మార్చడానికి అనుభవం ఉన్నవారిని ఎంచుకోవడంపై కూడా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న రెండు స్థానాల భర్తీయే కాకుండా, కొందరు మంత్రుల శాఖలను మార్చే అవకాశం ఉందన్న చర్చ ప్రస్తుతం హాట్ హాట్‌గా సాగుతోంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రుల పని తీరుపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైకమాండ్ సమీక్ష చేసినట్లు సమాచారం. ఆశించిన స్థాయిలో పని తీరు కనపర్చని మంత్రులకు ఉద్వాసన పలుకుతారన్న చర్చ సాగుతోంది. మరో మూడేళ్ల పాటు పాలనను పరుగులెత్తించాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని, అందుకు అనుగుణంగా మంత్రులుగా సమర్థులైన వారికి అవకాశం ఇవ్వాలన్న యోచనలో ఉన్నట్లు చెబుతున్నారుశాఖల మార్పులు కూడా ఉంటాయన్నది హస్తం నేతల మాట. ఇప్పటికే విద్య, మున్సిపల్, హెూం వంటి ముఖ్యమైన శాఖలు సీఎం చెంతనే ఉన్నాయి. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న వారి శాఖలను మార్చే అవకాశం లేకపోలేదన్న చర్చ నడుస్తోంది. మంత్రి శ్రీధర్ బాబుకు హెూం మంత్రిగా అవకాశం ఇవ్వవచ్చన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది.

**ఎవరిపై వేటు? ఎవరికి అవకాశం?**

అయితే, ప్రస్తుతం ఎవరికి అవకాశం ఇస్తారు, ఎవరికి క్యాబినెట్ నుంచి ఉద్వాసన చెబుతారన్న దానిపై పూర్తి స్పష్టత లేకున్నా, పార్టీలో మాత్రం కొందరి పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖను తప్పించి, ఆమె స్థానంలో బీసీ మహిళ కోటాలో విజయశాంతికి అవకాశం కల్పిస్తారన్న ప్రచారం సాగుతోంది. ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. తద్వారా తన సన్నిహితుడికి అవకాశం కల్పించడమే కాకుండా, బీసీలకు ప్రాముఖ్యత ఇచ్చినట్లుంటుందన్న చర్చ సాగుతోంది. ఇక సీఎంతో నేరుగా తలపడిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఉద్వాసన తప్పదన్న చర్చ కాంగ్రెస్ పార్టీలో సాగుతోంది. ఆయన స్థానంలో మరో బలమైన సామాజిక వర్గం నుంచి అవకాశం ఇస్తారని చెబుతున్నారు. మల్ రెడ్డి రంగారెడ్డికి అవకాశం ఉందన్న ప్రచారం ఉంది. ఇక కోమటి రెడ్డి వెంకటరెడ్డిని తొలగించి ఆయన స్థానంలో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వవచ్చన్న చర్చ నడుస్తోంది. గత కొంత కాలంగా రాజగోపాల్ రెడ్డి పార్టీపై అసంతృప్తి వెళ్లగక్కుతున్న విషయం తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారని, మాట నిలబెట్టుకోలేదని విమర్శలు చేస్తున్నారు. ఈ టైంలో 'కుటుంబానికి ఒకే పదవి' అన్న పార్టీ లైన్ ప్రకారం కోమటి రెడ్డి వెంకటరెడ్డిని తొలగించి, ఆయన సోదరుడు రాజ్ గోపాల్ రెడ్డికి అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. తద్వారా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్న పేరు వస్తుందన్న ఆలోచనలో హై కమాండ్ ఉన్నట్లు సమాచారం. మంత్రి విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ ఈ డిసెంబర్ మొదటి వారం లేదా జనవరిలో పూర్తిస్థాయి కేబినెట్ కొలువుదీరే అవకాశం ఉంది. ఈ నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తు రాజకీయ వ్యూహానికి, పరిపాలనా సామర్థ్యానికి ప్రతీకగా నిలవనున్నట్లు హస్తం నేతలు చెబుతున్నారు.

# బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులను పక్కనబెడితే ఊరుకోం..

### పనులు వెంటనే మొదలుపెట్టకపోతే రైతుల పక్షాన పాదయాత్ర చేపడుతాం.

### మాజీ మంత్రి హరీష్ రావు

నారాయణ్ ఖేడ్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నది. ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గం వెళ్తే రెండు లారీల సోయాబిన్ కొంటే అందులో 60 క్వింటాళ్లను వాపస్ పంపించారు. నారాయణఖేడ్లో అయినా రాష్ట్రంలో అయినా మక్కలు, సోయాబిన్ పంట కొని నెల రోజులు అయిపోయింది. మక్క, సోయాబిన్ కు ఇప్పటిదాకా ప్రభుత్వం ఒక రూపాయి విడుదల చేయలేదు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నాడు. 48 రోజులు అయిపోయినా ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రూపాయి కూడా రైతులకు చెల్లించలేదు. ముల్లకర్ర పట్టి పొడిచినా ఈ ప్రభుత్వానికి చలనం లేదు. రాష్ట్రంలో సోయాబీన్ రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కొనుగోలు చేయడం లేదు. కొన్న పంటను కూడా వాపస్ పంపిస్తున్నారు.వెంటనే మక్క, సోయాబిన్ పంట కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరపాలని డిమాండ్ చేస్తున్నాన్నారు. రెండుసార్లు రైతుబంధు ఇచ్చి రెండుసార్లు ఎగ కొట్టారు. పోయిన యాసంగి బోనస్ ఇంకా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే 1150 కోట్లను యాసంగి బోనస్ కింద సన్న వడ్లకు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా. సాగు చేసిన భూమికే రైతుబంధు ఇస్తామని చావు కబురు చల్లగా చెప్పిండు వ్యవసాయ మంత్రి. మూడు పంటలకు రైతుబంధు ఇయ్యాలని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు సాగుచేసిన భూమికే రైతు బంధు ఇస్తా అంటున్నాడు. 55 లక్షల ఎకరాల్లో పత్తి పంట పండుతుంది. 8 నెలలకు ఒకసారి పంట వస్తుంది. అంటే పత్తి రైతుకు సంవత్సరానికి ఒకసారి రైతుబంధు ఇస్తావా అని అడిగారు. చెరుకు అనేది 11 నెలల పంట. చెరుకుకి ఒక్కసారే రైతుబంధు ఇస్తా అని ప్రభుత్వం అంటున్నది. పంట తోటలకు ఒక పంటకే ఇస్తావా? 7 లక్షల ఎకరాల్లో కందుల సాగు జరుగుతుంది. పసుపు, పత్తి, ఆయిల్ పామ్, పండ్ల తోటలకు ఒక సారి మాత్రమే రైతుబంధు ఇస్తానని ప్రభుత్వం చెబుతున్నది. రైతుబంధు ఎగ్గొట్టే కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఉన్నాడు. ఇప్పటికే బోనస్ ఎగ్గొట్టిండు. పంటల బీమా ఎగగొట్టిండు. ఈ యాసంగిలో సాగు చేసిన వారికే రైతు బంధు అని ప్రభుత్వం చెపుతుంది. సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ ని ఓడగొడితేనే రెండు పంటలకు రైతుబంధు వస్తుంది. 11 సార్లు రైతు బంధు ఇచ్చింది కేసీఆర్. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. 70 లక్షల ఎకరాలకు రైతుబంధు ఒకటే సారి ఇస్తామని ప్రభుత్వం అంటున్నది. కేవలం వరికి మాత్రమే రైతుబంధు ఇస్తారా? యాసంగిలో కోటి 46 లక్షల మందికి ఇస్తావా? లేదా సగం మందికి ఎగ్గొడతావా? రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక విధానం లేదా? కేసీఆర్ దేశంలో మొట్టమొదటిసారి రైతుబంధు పథకాన్ని తెచ్చాడు. రైతులందరికీ రైతుబంధు సంవత్సరానికి రెండుసార్లు ఇచ్చాడు. కాంగ్రెస్ పార్టీని సర్పంచ్ ఎన్నికల్లో ఓడ కొట్టాలి లేకపోతే రైతుబంధు పోతుంది. దేశంలో పత్తి దిగుబడి చాలా తగ్గిపోయింది పత్తి రైతులను ఆదుకోవాలి. యాసంగికి పత్తి రైతులకు రైతుబంధు ఎగ్గొట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. చేతల ప్రభుత్వం బీఆర్ఎస్ చెత్త ప్రభుత్వం కాంగ్రెస్. బీఆర్ఎస్ అందరికి భరోసా ఇచ్చింది. కాంగ్రెస్ అవినీతికి భరోసా ఇచ్చింది. రేవంత్ రెడ్డి చీరలు కేవలం డ్వాక్రా మహిళలకు మాత్రమే ఇస్తున్నాడు.. కేవలం ఓట్లు ఉన్నాయని ఊర్లలో చీరలు పంచుతున్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఓట్లు లేవని చీరలు పంచడం లేదు. కేసీఆర్ పండుగకు చీరలు ఇస్తే రేవంత్ రెడ్డి ఓట్లకు చీరలు ఇస్తున్నాడు. మహిళలకు ఇచ్చిన చీరలు యూనిఫామ్ చీరల్లాగ ఉన్నాయి.. కేసీఆర్ రంగుల చీరలు ఇచ్చాడు. కోటి 30 లక్షల చీరలను ప్రతి బతుకమ్మకు కేసీఆర్ ఇచ్చాడు. ఈ ప్రభుత్వం ఇస్తుంది 50 లక్షల చీరలే. మహిళలకు నెలలకు 2500 ఇస్తానని చెప్పావు అది ఇస్తే మహిళలకు సారె పెట్టినట్టు. రెండేళ్లకు 60 వేల రూపాయలు ప్రతి మహిళకు బాకీపడ్డ రేవంత్ రెడ్డి ముందు అది చెల్లించి సారె పెట్టిన అని చెప్పు. నారాయణఖేడ్ కి బీఆర్ఎస్ హయాంలో రోజూ మంచినీళ్లు వచ్చేది. ఇప్పుడు ఎందుకు రావడం లేదు. 100 కోట్ల రూపాయలను నారాయణఖేడ్ తండాలకు కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసింది.

# సమస్యల పరిష్కారంలో సాచివేత ధోరణి తగదు

హామీల అమలులో ప్రభుత్వం వైఫల్యం.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు

బద్వేలు: ఉద్యోగ, ఉపాధ్యాయులు గత ప్రభుత్వం పైన చేసిన పోరాటాల ఫలితంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దోహద పడిందన్నారు. అయితే అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరిస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జరిగిన ఆ సంఘ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చారని, ఆ హామీలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే, ఉద్యోగుల సహకారంతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను ఆరు మాసాలలోగా చెల్లిస్తామని మాట ఇచ్చిన కూటమి పెద్దలు , అధికారం చేపట్టి 16 మాసాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్సీని 2023 జూలై మాసం నుండి అమలు చేయాల్సినప్పటికీ, గడువు పూర్తయి రెండేళ్లు దాటినా పిఆర్సీ ఊసే లేదన్నారు. గత ప్రభుత్వం నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ ను నియమించే దిశగా ఆలోచనే చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల వేతనాలలో కనీసం రూపాయి కూడా పెరుగుదల లేదన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా అమలు చేయాల్సిన డీఏ లను సైతం ఇవ్వడం లేదన్నారు. నాలుగు డిఏలు చెల్లింపులకు నోచుకోక పెండింగ్లో కొనసాగుతున్నాయన్నారు. ఏడాదిన్నర కాలంలో కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించారని పేర్కొన్నారు. ఇంకా దాదాపు 25 వేల కోట్ల పైబడి ఉద్యోగులకు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిలు అడిగినా, పిఆర్సీ అడిగినా ఖజానా ఖాళీగా ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వం బీద అరుపులు అరుస్తున్నదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులకు నోచుకోవడం లేదన్నారు. తక్షణం 12వ పిఆర్సీని ప్రకటించి, పిఆర్సీ అమలు అయ్యే వరకు 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రకాల ఆర్థిక బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా ఆర్భాటపు ప్రకటనలు చేసిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లోని బడుగులకు విద్యను అందకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. సాల్ట్ పథకం ఒప్పందంలో భాగంగా విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి ప్రభుత్వం క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నదని విమర్శించారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ జూన్ మాసంలో చేపట్టిన బదిలీలలో బదిలీ పొంది, రిలీవర్ లేని కారణంగా అనేకమంది ఉపాధ్యాయులు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారన్నారు. తక్షణమే వారిని రిలీవ్ చేసి బదిలీ పొందిన స్థానాలకు పంపాలన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉన్నదని, వాటిని భర్తీ చేసేందుకు పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో పోరు బాట పట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షులు వై.రవికుమార్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు చెరుకూరు శ్రీనివాసులు, సి.వి.రమణ, కుర్రా చెన్నయ్య, ఎస్.ఏజాస్ అహ్మద్, మురళీకృష్ణ, ఎ.శ్రీనివాసులు, ఈరి బాలజోజి, ప్రసన్న లక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ సిపిఎస్ కన్వీనర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నగారు వస్తారు..

అగ్ర హీరో కార్తి నటిస్తున్న తాజా తమిళ చిత్రం 'వా వాతియార్'. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ.జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగులో 'అన్నగారు వస్తారు' అనే పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కార్తి పోలీసాఫీసర్‌గా పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారని, పోరాట ఘట్టాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని చిత్రబృందం పేర్కొంది. కృతిశెట్టి, సత్యరాజ్, మధుర్ మిట్టల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సంతోష్ నారాయణన్, రచన-దర్శకత్వం: నలన్ కుమారస్వామి.

## వారణాసిలో హనుమంతుడిగా?

మహేష్‌బాబుతో రాజమౌళి రూపొందిస్తున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ 'వారణాసి'లో పలువురు అగ్ర తారలు భాగమవుతున్న విషయం తెలిసిందే. ప్రతినాయకుడు కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్‌సుకుమారన్, మందానికిగా కథానాయిక ప్రియాంకచోప్రా ఫస్ట్‌లుక్స్‌కి మంచి స్పందన లభించింది. ఈ సినిమాలో మాధవన్ కూడా ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే ఆయన పాత్ర తాలూకు వివరాలు ఇప్పటివరకు వెల్లడికాలేదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆయన ఈ సినిమాలో హనుమంతుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్‌లో రామాయణ ఘట్టం సినిమాలో చాలా కీలకంగా ఉంటుందని చెప్పారు దర్శకుడు రాజమౌళి. ఈ ఎపిసోడ్‌లో రాముడి పాత్రలో మహేష్‌బాబు కనిపిస్తారు.





# ఇది అభిమానుల సినిమా

'గత కొంతకాలంగా వరుసగా మూడు సినిమాలు చేశా. కానీ ఈ సినిమా చాలా ఎమోషనల్ ఫిలిం. వ్యక్తిగతంగా కూడా ఈ సినిమాతో ఎంతగానో కనెక్ట్ అయ్యాను. నా మనసులోని ఆలోచనలన్నీ ఈ సినిమాలో ఉన్నాయి' అన్నారు హీరో రామ్. ఆయన నటించిన తాజా చిత్రం 'ఆంధ్రాకింగ్ తాలూకా' ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురానుంది. మహేష్‌బాబు పి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. మంగళవారం కర్నూల్‌లో ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరో అభిమాని కథగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సందర్భంగా హీరో రామ్ మాట్లాడుతూ..ఈ సినిమాలో తాను అభిమాని పాత్ర పోషించానని, సూపర్‌స్టార్‌గా ఉపేంద్ర కనిపిస్తారని, ఈ ఇద్దరి మధ్య సంబంధం ఏంటనేది కథలో ఆసక్తికరంగా ఉంటుందని, ఇది అందరి అభిమానుల కథ అని తెలిపారు. డిఫరెంట్ కంటెంట్‌తో ఈ సినిమా చేశామని నిర్మాత వై.రవిశంకర్ పేర్కొన్నారు. రామ్ కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో నిలబడే సినిమా ఇదని దర్శకుడు మహేష్‌బాబు పి అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



# ఏడాదిలో 7 సినిమాలు!

ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌లో అగ్ర కథానాయికలు ఏడాదికి రెండుమూడు చిత్రాలు చేయడమే కష్టమైపోతున్నది. అలాంటిది ఒకే క్యాలెండర్ ఇయర్‌లో ఏడు చిత్రాలు చేసిన దక్షిణాది నాయికగా అనుపమ పరమేశ్వరన్ కొత్త ఫీట్‌ను సాధించింది. గతకొన్నేళ్లలో ఇదే రికార్డని అంటున్నారు. అనుపమ పరమేశ్వరన్ నటించిన లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'లాక్‌డౌన్' రిలీజ్ డేట్‌ను బుధవారం ప్రకటించారు. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. సర్వైవల్ థ్రిల్లర్‌గా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అగ్రనిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్ నిర్మించింది. ఏఆర్ జీవా దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ ఏడాదిలో అనుపమ పరమేశ్వరన్‌కు ఇది ఏడో రిలీజ్ కావడం విశేషం. ఈ ఏడాది తమిళంలో డ్రాగన్, బైసన్, ది పెట్ డిటెక్టివ్ చిత్రాల్లో నటించింది అనుపమ. అందులో డ్రాగన్, బైసన్ మంచి విజయాల్ని అందుకున్నాయి. తెలుగులో కిష్కింధపురి, పరదా చిత్రాలను చేసింది. మలయాళంలో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో శర్వానంద్ సరసన 'భోగి' చిత్రంలో నటిస్తున్నది.



# వైవిధ్య కథలకు చిరునామా ప్రియదర్శి

'ఓ అందమైన జంట కథతో ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమా ద్వారా మరింత మంది ప్రేక్షకుల ప్రేమను సంపాదించుకుంటాననే నమ్మకం ఉంది' అన్నారు ప్రియదర్శి. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'ప్రేమంటే'. 'థ్రిల్లు ప్రాప్తిరస్తు' ఉపశీర్షిక. ఆనంది కథానాయికగా నటించింది. నవనీత్‌శ్రీరామ్ దర్శకుడు. జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు.ఈ నెల 21న విడుదలకానుంది. మంగళవారం నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కు హీరో నాగచైతన్య, దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్యఅతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలందజేశారు. ప్రియదర్శి అన్ని రకాల పాత్రల్ని అద్భుతంగా పోషించే నటుడని నాగచైతన్య ప్రశంసించారు. కెరీర్ ఆరంభం నుంచి ప్రియదర్శి వైవిధ్యమైన కథలకు చిరునామాగా నిలుస్తున్నారని శేఖర్ కమ్ముల అన్నారు. ఏషియన్ వంటి భారీ నిర్మాణ సంస్థలో సినిమా చేయడం ఆనందంగా ఉందని ప్రియదర్శి చెప్పారు. దంపతుల మధ్య ఎన్ని గొడవలు వచ్చినా ఓ చాయ్ తాగుతూ మాట్లాడుకొని వాటిని పరిష్కరించుకోవాలనే పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించానని దర్శకుడు తెలిపారు. ఆద్యంతం చక్కటి హాస్యంతో అలరించే ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ ఇదని నిర్మాత జాన్వీ నారంగ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.




# పదికోట్ల పుట్టినరోజు కానుక



అగ్ర కథానాయిక నయనతార మంగళవారం జన్మదినోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా ఆమె భర్త విఘ్నేష్‌శివన్ నయనతారకు పదికోట్ల విలువైన రోల్స్ రాయిస్ స్పెక్ట్రా బ్లాక్ బ్యాడ్జ్ కారును బహుమతిగా అందిచాడు. భారత్‌లో ఈ కారు ఖరీదు చేసిన తొలి సినిమా తార నయనతార కావడం విశేషం. కుటుంబ సభ్యులతో కలిసి కొత్తకారు ముందు తీయించుకున్న ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేయగా.. అవి వైరల్‌గా మారాయి.

# మంచి క్వాలిటీతో రీరిలీజ్ చేస్తున్నాం




చిరంజీవి హీరోగా, రాధ, సోనమ్, వాణీ విశ్వనాథ్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'కొదమసింహం'. కె. మురళీమోహన రావు దర్శకత్వంలో కైకాల నాగేశ్వర రావు నిర్మించిన ఈ చిత్రం 1990 ఆగస్టు 9న విడుదలై, ఘనవిజయాన్ని సాధించింది. ఈ సినిమాని 4కే కన్వర్షన్, 5.1 డిజిటల్ సౌండింగ్‌తో ఈ నెల 21న రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రీమియర్ షో ఏర్పాటు చేసి, నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కైకాల నాగేశ్వర రావు మాట్లాడుతూ– "చిరంజీవిగారు ఒకవైపు 'జగదేకవీరుడు అతిలోక సుందరి' సినిమా చేస్తూనే మరోవైపు 'కొదమసింహం' చేశారు. ఈ సినిమాని మంచి క్వాలిటీతో రీ రిలీజ్ చేస్తున్నాం" అన్నారు. "కొదమసింహం' అప్పట్లో ఎంత పెద్ద హిట్ అయ్యిందో మీకు తెలుసు. రీ రిలీజ్‌ను కూడా విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను" అని మురళీమోహన్ రావు తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్ కోటి, రచయితలు పరుచూరి గోపాలకృష్ణ, సత్యానంద్ మాట్లాడారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.